సాక్షి
విశాఖపట్నం
ఆదివారం । 1 । అక్టోబర్ । 2023



ఈవీఎం గోదాం పరిశీలన

రూరల్ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఈవీఎం గోదాంను శనివారం కలెక్టర్ ఎ.మల్లికార్జున సందర్శించారు. 8లో



చదరంగం పోటీలకు సిద్ధం

జాతీయ అండర్–11 చదరంగం పోటీలకు పోర్ట్ ఇండోర్ స్టేడియం ముస్తాబైంది. వారం పాటు ఈ పోటీలు జరగనున్నాయి. 8లో



వాలీబాల్ చాంప్ సేలం స్టీల్

ఇంటర్ స్టీల్‌ప్లాంట్ వాలీబాల్ పోటీల విజేతగా సేలం స్టీల్‌ప్లాంట్ జట్టు చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. 8లో

న్యూస్‌రీల్

నేటి శ్రమదానానికి తరలిరండి

జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ



డాబాగార్డెన్స్: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ చేపడతున్న ఏక్ తారీక్–ఏక్ గంట్ శ్రమదానానికి నగర పౌరులు తరలిరావాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. రుషికొండ, ఆర్.కె.బీచ్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని.. పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఎన్జీవోస్, నివాస సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే అన్ని వార్డుల్లోని బహిరంగ ప్రదేశాలు, పార్కులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాల, కళాశాల, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆలయాల్లో పరిశుభ్రతకు ఓ గంట పాటు శ్రమదానం చేద్దామన్నారు.

కేంద్ర సహాయ మంత్రి హాజరు

రైల్వేస్టేషన్‌లో ఉదయం 10 గంటలకు జరిగే శ్రమదానంలో కేంద్ర రైల్వే, టెక్స్‌టైల్స్ శాఖ సహాయ మంత్రి దర్శనా జర్దోష్ పాల్గొంటారని వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు.

తప్పుడు వార్తలను ప్రచారం చేయొద్దు

అల్లిపురం: సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ హెచ్చరించారు. డీపాల్ స్కూల్(ఉక్కునగరం), కాథలిక్ కో ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రిన్సిపాల్ 10వ తరగతి చదువుతున్న ఓ అబ్బాయికి మాత్రలు ఇచ్చి మతపరమైన సంభాషణ కోసం ప్రేరేపిస్తున్నట్లు ఓ సందేశం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతోందన్నారు. ఈ వార్త పూర్తిగా అవాస్తవం అని తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయొద్దని సూచించారు.

కార్మికుల భద్రతకు ఈశ్రమ్‌లో నమోదు

సీతంపేట: కార్మికులు, అసంఘటిత కార్మికులు గ్రామ, వార్డు సచివాలయాలు, సీఎస్‌సీ సెంటర్లను సంప్రదించి ఈ–శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఎం.రామారావు కోరారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద ఆహార దినుసులు, ప్రమాదవశాత్తు మరణించినచో ఆర్థిక సహాయం, పీఎం–ఎస్‌వైఎం పథకం కింద పెన్షన్, ఇతర స్కీంలు పొందడానికి ఈ–శ్రమ్‌లో నమోదు తప్పనిసరని పేర్కొన్నారు. నమోదు చేసుకున్న వారికి ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా యూనివర్సల్ అకౌంట్ నంబరు కేటాయించ బడుతుందన్నారు. ఆహార భద్రతతో పాటు, ప్రమాదవశాత్తు మరణించిన, పూర్తి అంగవైకల్యం కలిగిన రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు.

రేపు మద్యం దుకాణాల బంద్

దొండపర్తి: గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న జిల్లాలో డ్రై డే పాటించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఆ రోజు మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరిపితే బార్ లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగంలో మనోళ్లు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 76 మందితో వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగం రాష్ట్ర కమిటీని నియమిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర కమిటీలో విశాఖ జిల్లా నుంచి పలువురికి స్థానం దక్కింది.

వైఎస్సార్ సీపీ డాక్టర్ల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అంపోలు అచ్యుతరావు, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ వీఆర్‌వీకే కిశోర్, డాక్టర్ ఈగలపాటి సత్యసాయి హేమంత్ నియమితులయ్యారు.

- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రజల చెంతకే వైద్యం
- ఉమ్మడి విశాఖలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం
- తొలి రోజున 14,022 మందికి వైద్య పరీక్షలు
- సుమారు 800 మందికి రిఫరల్ ఆస్పత్రులకు సిఫార్సు

జగనన్న సురక్ష.. ఆరోగ్యానికి శ్రీరామరక్ష



గాజువాకలో రిజిస్ట్రేషన్ స్లిప్పులను అందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, చిత్రంలో జిల్లా ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

సాక్షి, విశాఖపట్నం: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా.. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షే. చిన్న జ్వరం వచ్చినా.. పెద్ద జబ్బు వచ్చినా.. ఆస్పత్రికి పరుగెత్తాల్సిందే. కానీ ఇప్పుడా పరిస్థితులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా మార్చేసింది. డాక్టర్ వద్దకు రోగి వెళ్లడం కాదు.. ప్రజల దగ్గరికే డాక్టర్.. కాదు కాదు.. ఏకంగా ఆస్పత్రినే తీసుకొచ్చేశారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ పేరుతో ప్రతి ఇంటికీ వైద్యం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో స్పెషలిస్టులతో ఇంటి వద్దకే వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒకవైపు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఇతర సిబ్బందితో కలిసి ప్రతి ఇంటినీ జల్లెడ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు శనివారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి తొలి రోజు అనూహ్య స్పందన లభించింది. మూడు జిల్లాల పరిధిలో 42 చోట్ల ఆరోగ్య శిబిరాలను ప్రారంభించగా.. తొలి రోజు 14,022 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఇందులో సుమారు 800 మందికి ఆయా జిల్లాల పరిధిలోని నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేశారు. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి.. వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ప్రారంభించిన ఈ కార్యక్రమం అద్భుతంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



చేపలుప్పాడలో మహిళ కళ్లద్దాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి



చేపలుప్పాడలో రోగి సమస్యను తెలుసుకుంటున్న వైద్యురాలు

జిల్లా	క్యాంపులు	పరీక్షలు చేసుకున్నవారు
విశాఖపట్నం	6	5,056
అనకాపల్లి	25	5502
అల్లూరి	11	3,464

122 చోట్ల వైద్య శిబిరాలు

జిల్లాలో పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలు యూనిట్‌గా తీసుకుని 122 చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎ.మల్లికార్జున చెప్పారు. మధురవాడ పీహెచ్‌సీ, చేపలుప్పాడలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. గాజువాక పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) పి.కోటేశ్వరరావు ప్రారంభించారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

షుగర్ టెస్ట్ చేయించుకున్నాను



నేను షుగర్, థైరాయిడ్‌తో ఇబ్బంది పడుతున్నాను. వారం కిందట వైద్య ఆరోగ్య సిబ్బంది సర్వే కోసమని మా ఇంటికి వచ్చినప్పుడు నా సమస్య చెప్పాను. ఈ రోజు పీహెచ్‌సీకి రమ్మని టోకెన్ ఇచ్చారు. ఇక్కడకొచ్చి షుగర్ టెస్టు చేయించుకున్నాను. ఎక్కడికో దూరం వెళ్లకుండా దగ్గరలోనే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. – **వరలక్ష్మి, డ్రైవర్స్ కాలనీ**

స్పెషలిస్టులు వచ్చారు



నా కుమారుడి వైద్యం కోసం ఇక్కడికి వచ్చాను. బరువు తక్కువగా ఉండడంతో స్పెషలిస్ట్ వైద్యులకు చూపించాను. ప్రత్యేక వైద్యులతో సేవలందించడం వల్ల వైద్య శిబిరం ఉపయుక్తంగా నిలిచింది. జగనన్న ఆరోగ్య సురక్ష మంచి కార్యక్రమం. – **గౌతమి, శ్రీనివాసనగర్, మధురవాడ**

మంచి కార్యక్రమం



నాకు కాళ్లు దగ్గర నుంచి కింది భాగం అంతా నమిలేసినట్టు ఉంటుంది. కాళ్లు తిరగబడిపోతున్నాయి. వీక్‌నెస్ ఉంది. షుగర్, బీపీ, రక్త పరీక్షలు చేశారు. స్పెషలిస్టులు వచ్చారు. వైద్యం చేయించుకున్నాను. ఇంటి దగ్గరకే పెద్ద డాక్టర్లను తీసుకురావడం మాలాంటి వాళ్లకు ఉపయోగకరం. – **బానాల లక్ష్మీనారాయణమ్మ, బాపూజీ నగర్, మధురవాడ**

మోత మోగలేదు..!

- టీడీపీ పిలుపునకు స్పందన కరువు
- పార్టీ నేతలే కంచాలు కొట్టని వైనం
- రోడ్లపై హారన్లు కొట్టేందుకు రాని శ్రేణులు

సాక్షి, విశాఖపట్నం: మోత మోగలేదు. హారన్ కొట్టలేదు.. విజిల్ వినిపించలేదు.. విజనరీ అని చెప్పుకునే చంద్రబాబుకు మద్దతుగా మోత మోగించాలంటూ టీడీపీ ఇచ్చిన పిలుపునకు స్పందన కరువైంది. పార్టీ ఆఫీస్‌లో మినహా.. ఉమ్మడి జిల్లాలోని టీడీపీ శ్రేణులు తమకెందుకొచ్చిన తలనొప్పి అంటూ తప్పించుకున్నారు. పార్టీ ఉంటుందా లేదా అనే సందేహంలో ఉన్న తరుణంలో ఇలాంటి పిచ్చి పిలుపులేంటంటూ నేతలు.. కార్యకర్తలతో చెప్పి అసహనం వ్యక్తం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబునాయుడు అరెస్టు అంశాన్ని జనాల్లో నానుతూ ఉండేలా చేయాలని టీడీపీ ఎంత ప్రయత్నిస్తున్నా.. అన్ని ఫెయిల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ప్రజలంతా చంద్రబాబుకు మద్దతుగా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ.. స్వచ్ఛందంగా కంచాలు మోగించాలనీ, ఎక్కడ ఉంటే అక్కడ హారన్లు కొట్టాలనీ, విజిల్స్ వేస్తూ మోత మోగించాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలోనూ విజయవంతం చేయాలంటూ టీడీపీ సీనియర్ నేతలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు జారీ చేశారు. కానీ.. ఏ ఒక్కరూ దీన్ని సీరియస్‌గా తీసుకోలేదు. చంద్రబాబును బయటకు తీసుకొచ్చేందుకు ఏం చేయాలో ఆలోచించకుండా.. కంచాలు కొట్టండి.. విజిల్స్ వేయండి అంటూ పిలుపులివ్వడం ఏంటని కొందరు పార్టీ సీనియర్ నేతలపైనే వారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయినప్పటికీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించడంతో చేసేది లేక.. టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అయినా స్పందన కరువైంది. సిటీ పరిధిలోని నాలుగు నియోజకవర్గాల నుంచి కనీసం 100 మంది కూడా దీనికి హాజరుకాలేదు. ప్రధాన నేతలు, ఎమ్మెల్యేలెవ్వరూ ఇందులో పాల్గొనలేదు. కేవలం కార్యకర్తలు మాత్రమే పక్కనున్న ఇంటికి కూడా వినిపించనంతగా మోత మోగించడం విశేషం. అటు అనకాపల్లి, అల్లూరి జిల్లాలోనూ టీడీపీ నేతలు మోత మోగించేందుకు ఆసక్తి చూపించలేదు. కొందరు నేతలు తమ ఇళ్లవద్దనే రెండు నిమిషాల పాటు కంచాలతో చప్పుడు చేసి పలాయనం చిత్తగించారు. సిగ్నల్స్ వద్ద, డ్రైవింగ్ చేసే సమయంలో వాహన చోదకులు కూడా హారన్ మోగించలేదు.

ఇదెక్కడి ఉద్యమం బాబూ..?

పార్టీ పెద్దదిక్కు జైల్లో ఉంటే.. పార్టీని ముందుకు నడిపించేందుకు ఏం చెయ్యాలి.? బాబుని బయటకు తీసుకురావడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలని.. నైరాశ్యంలో ఉన్న పార్టీ శ్రేణుల్ని ఉత్సాహ పరిచేందుకు వారిని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాల్ని పక్కన పెట్టి.. మోత మోగిద్దామంటూ పిలుపునివ్వడంపై ప్రతి ఒక్కరిలోనూ ఆశ్చర్యంతో పాటు అసహనం వ్యక్తమైంది. కాపు ఉద్యమం సమయంలో ముద్రగడ పద్మనాభం ఆకలి కేక పేరుతో చంద్రబాబు ప్రభుత్వానికి వినిపించేలా కంచాలు కొట్టాలి అని పిలుపునిచ్చిన సమయంలో రోడ్లపైకి వచ్చిన వందలాది మందిపై తమ ప్రభుత్వం కేసులు బనాయించిన విషయాన్ని టీడీపీ శ్రేణులు గుర్తు చేసుకున్నాయి. తర్వాత కాలంలో ఆ కేసుల్ని వైఎస్ జగన్ ప్రభుత్వం ఎత్తివేసిందనీ.. మరోసారి ఇలా రోడ్లపైకి వచ్చి కంచాలు కొట్టడం, హారన్లు కొట్టడం చేస్తే పోలీసులు కేసు పెడితే ఏ నాయకుడు వెన్నుదన్నుగా ఉంటారని కొందరు ప్రశ్నించారు. తమ అవినీతి విషయాన్ని తామే డప్పుకొట్టి ప్రజలకు తెలియజేసినట్లు కార్యక్రమం ఉందని కొందరు టీడీపీ నేతలు తమ కార్యకర్తల వద్ద వ్యాఖ్యానించారు. మోత మోగిద్దాం అంటూ హడావిడి చేయాలని భావించిన టీడీపీ కార్యక్రమం చివరికి మౌనం వహిద్దాం అనేలా మారిపోవడంపై అంతా నవ్వుకున్నారు.

దైవ సన్నిధిలో మోగింపా..

సింహగిరిపై టీడీపీ నాయకుల అత్యుత్సాహం

సింహాచలం: టీడీపీ నాయకులు దేవాలయం, భక్తుల పట్ల గౌరవం లేకుండా అత్యుత్సాహం ప్రదర్శించారు. దేవాలయాలకు ఉన్న గౌరవం, నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించారు. చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి సింహాచలం కొండపై రాజగోపురానికి ఎదురుగా విశాఖ పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఇదేంటని అక్కడ ఉన్నవారు వారిస్తున్నా ఇష్టారాజ్యంగా ప్రవర్తించారు. రాజకీయ పార్టీలకు సంబంధించి ఏ కార్యక్రమాలు ఆలయాల వద్ద చేయకూడదన్న కనీసం ఇంగితం లేకుండా వ్యవహరించారు.



రాజగోపురం ఎదురుగా మోత మోగిస్తున్న పాశర్ల ప్రసాద్, పి.వి.నరసింహం, టీడీపీ శ్రేణులు

వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా కమిటీ నియామకం

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ కమిటీని నియమించారు. ఈ మేరకు శనివారం కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ జిల్లా పార్టీ కమిటీ ప్రెసిడెంట్‌గా కోలా గురువులు, వైస్ ప్రెసిడెంట్లుగా దామా సుబ్బారావు, పీలా ఉమారాణి, జనరల్ సెక్రటరీలుగా జగ్గపల్లి అప్పలరాజు(విశాఖ తూర్పు), నీలాపు వెంకట రమణారెడ్డి(విశాఖ దక్షిణ), మాసిన లక్ష్మీ(విశాఖ ఉత్తర), బండారు వరలక్ష్మి(విశాఖ పశ్చిమ), పల్లా చినతల్లి(గాజువాక), కోమటి శ్రీనివాసరావు(గాజువాక), గొంగుల రాజారాణి(గాజువాక), ట్రెజరరీగా బి.ఉమా మహేశ్వరరావు(విశాఖ దక్షిణ), సెక్రటరీలుగా సుంకర బంగారు అప్పలనాయుడు(భీమిలి), పిన్నెంటి వెంకట రమణమ్మ(భీమిలి), మద్దిల వెంకట రమణమ్మ(భీమిలి), జీరు వెంకట రెడ్డి(భీమిలి), యర్రా రఘురాజ్(విశాఖ తూర్పు), మానిశెట్టి నాగేశ్వరరావు(విశాఖ తూర్పు), ఇట్ల వరలక్ష్మి(విశాఖ తూర్పు), అచ్చిరెడ్డి ఆదివిష్ణురెడ్డి(విశాఖ దక్షిణ), సంకబత్తుల సన్యాసిరావు(విశాఖ దక్షిణ), బులుసు జగదీష్(విశాఖ ఉత్తర), లంకా భాస్కరరావు(విశాఖ ఉత్తర), ఆళ్ల పైడి రాజు(విశాఖ పశ్చిమ), శరగడం వెంకట లక్ష్మి(విశాఖ పశ్చిమ), పలగడ కృష్ణ(గాజువాక), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా భీమిలికి చెందిన పిల్లా సూరిబాబు, ఆళ్ల ఉమా మహేశ్వరరావు, పందిరి విజయకుమార్, పోతున సూరిబాబు, కాకర వెంకట రమణమ్మ, జి.గౌరి, దూడ అచ్చారావు, విశాఖ తూర్పుకు చెందిన యనమరెడ్డి రమణారెడ్డి, గరిగిన ధనలక్ష్మి, పీలా వెంకట పరదేశినాయుడు, కండిమల్ల రాజశేఖర్, విశాఖ దక్షిణకు చెందిన వాసర్ల సుబ్రహ్మణ్యం, రంధి గోపి, రామోజీ భద్రాచారి, విశాఖ నార్త్‌కు చెందిన కోడూరు సుశీల, చొక్కాకుల రామకృష్ణ, కె.శ్రీనివాసరాజు, విశాఖ పశ్చిమకు చెందిన శరగడం వెంకట లక్ష్మి, కంపర కోటేశ్వరరావు, టికాడ శంకర్‌రావు, కొటనాన రవి, గాజువాకకు చెందిన కాకి నిర్మలా రెడ్డి, పేరాం రామకృష్ణారెడ్డి, సయ్యద్ జబియుల్లా, నాడిగుట్ల సూర్యనారాయణలను నియమించారు.

స్కూటీతో లారీ కిందపడి భార్యాభర్తలు మృతి



బయటపడ్డ చిన్నారులు

కె.కోటపాడు: వరుసగా రెండు రోజులు సెలవులని అత్తారింటికి పిల్లలతో స్కూటీపై బయలు దేరిన భార్యాభర్తలు లారీ క్రింద పడి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి కె.కోటపాడు మండలం బొట్టవానిపాలెం వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఆడారి దామోదరరావు(32), ఆయన భార్య ప్రసన్న(25) అక్కడికక్కడే మృతిచెందారు. వివరాలివి. ఆరిలోవ ప్రాంతం నుంచి స్కూటీపై దామోదరరావు, భార్య ప్రసన్న, కుమార్తెలు యస్మిత, జోషితలతో అత్తవారి గ్రామమైన దేవరాపల్లి మండలం వేచలం బయలుదేరారు. చిన్నగా చినుకులు పడుతున్నాయి. స్కూటీపై కింతాడ శివారు బొట్టవానిపాలెం వద్దకు చేరుకునే సమయంలో అదే మార్గంలో పినగాడి నుంచి కె.కోటపాడు వైపు రేషన్ బియ్యం లోడుతో లారీ వస్తోంది. లారీని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించగా, ఎదురుగా వేరే వాహనం రావడంతో వాహనాన్ని ఆపబోయి లారీ వెనుక చక్రాల కిందికి స్కూటీ వెళ్లిపోయింది. వాహనం పైనున్న ఇద్దరు పిల్లలు రోడ్డుపై పడగా, భార్యాభర్తలు లారీ కిందపడ్డారు. ఈ ఘటనలో ప్రసన్న తలపై నుంచి లారీ చక్రం వెళ్లడంతో తల నుజ్జయింది. దామోదరరావు తలకు గాయం కావడంతో రక్తస్రావం అధికంగా జరిగి సంఘటనా స్థలిలోనే మృతిచెందారు. గాయపడిన చిన్నారులను స్థానికులు 108లో కె.కోటపాడు సీహెచ్‌సీలో వైద్యం అందించారు.

చేసిందే చెప్పండి.. అదే మన విజయసూత్రం

- జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్య సేవలు
- జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం.. సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువయ్యేలా చూడడం.. ఇవే వచ్చే ఎన్నికల్లో మన విజయ సూత్రాలని పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎండాడలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ఆధ్వర్యంలో శనివారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వచ్చే ఎన్నికల్లో ఏ మార్గాన్ని అనుసరించాలి.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంకా ప్రజలకు ఎలా చేరవేయాలి.. అనే అంశాలపై వైవీ సుబ్బారెడ్డి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన 'జగనన్న సురక్ష పథకం' విజయవంతమైందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను స్పాట్‌లోనే పొందారన్నారు. అదే తరహాలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా ప్రజల చెంతకే వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 1.60 కోట్ల కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోగులను వైద్య శిబిరాలు వద్దకు తీసుకువచ్చే బాధ్యత గృహ సారథులు, వలంటీర్లు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు కూడా వైద్య పరీక్షలు చేయించుకుని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

ఎందుకు జగనన్నే కావాలంటే..

'ఎందుకు ఆంధ్రాకి జగనన్నే కావాలి' అనే వినూత్న కార్యక్రమాన్ని వార్డుల్లో, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, జిల్లా అనుబంధ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. ప్రతీ వార్డుకు వెళ్లి అక్కడ పార్టీ జెండా ఆవిష్కరించాలని సూచించారు. రాత్రికి అదే గ్రామంలో బస చేసి, అక్కడే భోజనాలు చేసి గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. చంద్రబాబు తన హయాంలో ప్రజలను ఏ విధంగా మోసం చేశాడో కూడా ప్రజలకు చెబుతూ 'ఆపు బాబు నాటకం.. జగనే మా నమ్మకం' అంటూ నినదించి రావాలని సుబ్బారెడ్డి సూచించారు. కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, కుంభా రవిబాబు, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, సమన్వయకర్తలు కె.కె రాజు, ఆడారి ఆనంద్, మాజీ మంత్రి బాలరాజు, నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి రవిరెడ్డి, కార్పొరేటర్లు, జిల్లా పార్టీ కారవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ నియోజవర్గ పరిశీలకులు హాజరయ్యారు.

నేర నియంత్రణకు సమర్థ చర్యలు

అల్లిపురం: నగరంలో నేర నియంత్రణకు సమర్థ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జరిగిన రివ్యూ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు సైనేజస్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతీ ఎస్‌హెచ్‌వో తమ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. టాస్క్‌ఫోర్స్‌లో మరింత ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, ఎన్‌డీపీఎస్ రవాణాకు పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. రాత్రి పూట నిఘాను పటిష్టం చేయాలన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు విద్యా సంస్థలు వద్ద నిఘా పెట్టాలన్నారు. సైబర్ క్రైంను మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. లోక్ అదాలత్‌లో మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని శాంతి భద్రతకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టిన నలుగురికి రివార్డులు అందించారు. డీసీపీ–1 కె. శ్రీనివాసరావు, డీసీపీ–2 కె.ఆనందరెడ్డి, డీసీపీ క్రైం జి.నాగన్న పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం పరిశీలన

ఆరిలోవ: రూరల్ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఈవీఎం గోదాంను శనివారం కలెక్టర్ ఎ.మల్లికార్జున రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలసి సందర్శించారు. ఇక్కడ ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్లను పరిశీలించారు. ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్ల భద్రతపై భీమిలి రెవెన్యూ డివిజన్ అధికారి భాస్కరరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, రూరల్ తహసీల్దారు పి.రమణయ్య, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పాల్‌కిరణ్, ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ మూర్తి, బీజేపీ, కాంగ్రెస్, ఆప్ తదితర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అవయవదానంపై అవగాహన పెరగాలి

కొమ్మాది: ప్రతి ఒక్కరు అవయవదానం పై అవగాహన పెంపొందించుకోవాలని పోలీస్ కమిషనర్ రవి శంకర్ అన్నారు. రుషికొండ రాడిసన్ బ్లూలో శనివారం ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ 6వ వార్షిక సమావేశాన్ని రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. సదస్సులో ముఖ్య అతిథిగా సీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యం, ఆరోగ్యం, అవసరానికి చికిత్స చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎలా రోల్ మోడల్‌గా ఉందో గుర్తు చేసుకున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా అవయవదానంపై ఆవశ్యకత పెరుగుతుందని, దీనివలన ఎందరో ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. ఒక్క ఏపీలోనే ఏడాదికి దాదాపు 9 వేల రోడ్డు ప్రమాద మరణాలు సంభవిస్తున్నాయని, వీరిలో కొద్దిశాతం మంది అవయవాలను దానం చేస్తే అవయవ కొరత తగ్గుతుందని అన్నారు. ఏపీఎస్ఎన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎన్ జిక్కి, కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర వైద్య కళాశాలలో 1985లో రాష్ట్ర ప్రభుత్వం నెఫ్రాలజీ విభాగం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీఎంఈ, ఎన్‌టీఆర్ హెచ్‌ఎస్ వీసీ డా. టి. రవిరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా. ప్రసాద్ బుల్లిపల్లి, ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజులతో పాటు 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ రవిశంకర్

విశాఖ-బెంగళూరు స్పెషల్ పొడిగింపు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ–బెంగళూరు ప్రత్యేక రైళ్లు మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు. విశాఖ-బెంగళూరు కంటోన్మెంట్ (08543) వీక్లీ స్పెషల్ సూపర్‌ఫాస్ట్ ప్రతీ ఆదివారం విశాఖలో మధ్యాహ్నం 3.55 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ స్పెషల్ రైలు ఈ నెల 8 నుంచి నవంబరు 26వ తేదీ వరకు పొడిగించారు. బెంగళూరు కంటోన్మెంట్– విశాఖ (08544) వీక్లీ స్పెషల్ ప్రతీ సోమవారం మధ్యాహ్నం 3.50 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.30గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ స్పెషల్ అక్టోబర్ 9 నుంచి నవంబరు 27 వరకు పొడిగించారు. ఈ రైళ్లు ఇరు మార్గాల్లో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పడి, జోలర్‌పేట, కుప్పం, బంగార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతాయి.

ఇంటర్ స్టీల్ వాలీబాల్ చాంపియన్ సేలం స్టీల్

ఉక్కునగరం: ఇంటర్ స్టీల్‌ప్లాంట్ వాలీబాల్ పోటీల విజేతగా సేలం స్టీల్ ప్లాంట్ జట్టు చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఉక్కు ఇండోర్ స్టేడియంలో ఇంటర్ స్టీల్ వాలీబాల్ పోటీలు నిర్వహించింది. ఐఎస్‌పీ బర్న్‌పూర్, సేలం స్టీల్‌ప్లాంట్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సేలం జట్టు 25–20, 34–32, 25–16 స్కోరుతో విజేతగా నిలిచింది. విజేతకు స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె.బాగ్చీ ట్రోఫీ అందజేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ జట్టుకు చెందిన క్రీడాకారుడు కె.దుర్గా ప్రవీణ్‌కు బెస్ట్ ప్రామిసింగ్ ప్లేయర్ అవార్డు పొందారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహ్మద్ హనీఫ్, సీజీఎం డాక్టర్ కె.హెచ్. ప్రకాశ్, సీసీ జీఎం ఆర్.పి. శర్మ, స్పోర్ట్స్ విభాగం సీనియర్ మేనేజర్ అమిత్ ఘుడాయ్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగం పోటీలకు పోర్ట్ స్టేడియం ముస్తాబు

విశాఖ స్పోర్ట్స్: జాతీయ అండర్–11 చదరంగం పోటీలకు పోర్ట్ ఇండోర్ స్టేడియం ముస్తాబైంది. 27 రాష్ట్రాలకు చెందిన ఫిడే రేటెడ్, అన్‌రేటెడ్ చిన్నారులు ఈ పోటీల్లో సత్తా చాటనున్నారు. రాష్ట్ర, జిల్లా చదరంగం సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు 11 రౌండ్లు సాగే చిన్నారుల ఎత్తుకు పై ఎత్తులు ఆదివారం 10 గంటలకు ప్రారంభం కానుంది. వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి ఈ పోటీలను ప్రారంభించనుండగా.. విశాఖ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొనున్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — గుడివాడలంక బ్రాంచ్, గుడివాడలంక, పలాగు మండలం, పలాగు జిల్లా-534004. ☏ 8331015663

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టబద్ధమైన వారసులకు డిమాండ్ నోటీసు

టు:
(1) శ్రీ కాపుశెట్టి ఆదిత్య (తల్లి: లేటు కాపుశెట్టి చంద్ర), నేచురల్ గార్డియన్: శ్రీ కాపుశెట్టి దుర్గా ప్రసాద్, డ.నెం.1/404, ఆనకపల్లి గ్రామము, నక్కపరం మండలం, విశాఖపట్నం-531035.
(2) శ్రీ కాపుశెట్టి కేశవ్ (తల్లి: లేటు కాపుశెట్టి చంద్ర), నేచురల్ గార్డియన్: శ్రీ కాపుశెట్టి దుర్గా ప్రసాద్, డ.నెం.1/404, ఆనకపల్లి గ్రామం, నక్కపరం మండలం, విశాఖపట్నం-531035.
(3) శ్రీ కాపుశెట్టి దుర్గా ప్రసాద్ [illegible]

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 3721661000007	రూ. 24,00,000/- తేది: 21/10/2016	రూ. 21,14,864.21	MCLR + 0.25% - presently 9.10% [illegible]

[illegible]

తేది: 09-09-2023, ప్రదేశం: గుడివాడలంక — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సండే క్లాసిఫైడ్స్

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.